రాగం: యమన్ కల్యాణి

తాళం: ఆది

నగధర నందగోప నరసింహా వో

నగజవరద శ్రీనరసింహా

1. నరసింహ పరంజోతి నరసింహ వీర

నరసింహ లక్ష్మీనరసింహ

నరసఖ బహుముఖ నరసింహ వో

నరకాంతక జేజే నరసింహ

2. నవరసాలంకార నరసింహ వో

నవనీతచోర శ్రీనరసింహ

నవగుణి వేంకటనరసింహ వో

నవమూర్తి మండెమునరసింహ